ప్రవీణా పిక్చర్స్
పెళ్ళి సంబంధం
రచన, దర్శకత్వం: కె. వరప్రసాదరావు M.A.
నిర్మాత: బి. విశ్వనాధం

తారాగణం

కృష్ణ
కృష్ణంరాజు
నాగభూషణం
గుమ్మడి
అల్లు రామలింగయ్య
రావి కొండలరావు
సాక్షి రంగారావు
ప్రసాద్, రామదాసు

విజయనిర్మల
వాణిశ్రీ
హేమలత
అన్నపూర్ణ
సుజాత
కాకినాడ రాజరత్నం

నర్తకి :
జ్యోతిలక్ష్మి

నేపథ్యగాయకులు : ఘంటసాల - సుశీల - జానకి - ఎల్. ఆర్. ఈశ్వరి

నిర్మాత :
బి. విశ్వనాథం

దర్శకత్వం, కథ, చిత్రానువాదం, సంభాషణలు :
కె. వరప్రసాదరావు, M. A.

డిస్ట్రిబ్యూటర్సు: తెలంగాణా : ఉషా ఫిలింస్ సికింద్రాబాద్

"పెళ్ళి సంబంధం"

— కథాసంగ్రహం —

సీత బ్రతికివుండగా రంగయ్య ఇల్లు ఎప్పుడూ పువ్వులతో నవ్వులతో కళకళలాడేది. ఆమె పోయింతర్వాత ఆ యింటి కళాకాంతులు మారినా-రంగయ్య హృదయంలో ఆమె స్థానం మాత్రం మారలేదు. అతని స్మృతిపథంనుంచి ఆమె తొలగిపోలేదు. సీతపట్ల రంగయ్యకున్న అనురాగం మమకారం అలాంటివి. సీత పోతూపోతూ రత్నంలాటి బిడ్డను అతని కప్పగించి మరీ పోయింది. వాడి బాధ్యతంతా రంగయ్య మీద పెట్టింది. వాణ్ని బాగా చదివించి గొప్పవాణ్ని చెయ్యాలని వాడు పుట్టినపుడే చెప్పింది. అందుకే చదువు సంధ్యల మీద రంగయ్యకాట్టే నమ్మకంలేకపోయినా అపురూపంగా పెంచి పెద్దచేసినకొడుకు రఘును పట్నంలో చదివిస్తున్నాడు. రఘు అభివృద్ధిని గురిస్తూ- భార్య కోరిక యీడేర్చగలుగుతున్నందుకు ఎంతగానో సంతోషిస్తున్నాడు రంగయ్య.

రంగయ్య జీవితంలో వెలుగురేఖలతోపాటు చీకటి తెరకూడావుంది. చెల్లెలు శాంత ఆ వెంకట్రావుతో లేచి పోయినందువల్లే తన తండ్రి మరణించాడని రంగయ్య నమ్మకం. అతని మనసెంత మెత్తనిదో మంచిదో-అంతటి పట్టుదల, మొండితనంకూడా అతనిలో ఉన్నాయి. శాంత వెంకట్రావును వివాహమాడినదగ్గర్నుంచీ వాళ్ళమీద విరోధం ప్రకటించాడు. చెల్లెలివిషయం జ్ఞాపకం వచ్చినప్పుడల్లా ఎంతో బాధపడుతూఉంటాడు. ఆమె తన జీవితానికి- వంశా

నికి కళంకం తీసుకువచ్చిందని కుమిలిపోతూ ఉంటాడు.

ఇది పూర్వకథ ।

• • •

రఘును కాలేజీలో చదువుకు, చక్కా-రమ్మని పట్నం పంపిస్తే - తన విరోధి వెంకట్రావు కూతురు రాణితో ప్రేమాయణం సాగించటంచూసి సహించలేకపోయాడు రంగయ్య. ఈ సంబంధం వద్దని కొడుకుతో స్పష్టంగా చెప్పాడుకూడాను. ఆ రాణీనితప్ప వేరెవర్నీ చేసుకోనని అంత స్పష్టంగాను చెప్పాడు రఘు. ఐతే తన సంపాదనలో ఆస్థిలో చిల్లిగవ్వకూడా ముట్టదని కొడుకుని హెచ్చరించాడు.

వెంకయ్య హైదరాబాదులో ఉంటున్నాడు. అతను రంగయ్య పూర్వివాడు; రంగయ్య చెలికాడు. ఆ వెంకయ్యకు ఈడొచ్చిన కూతురుందనితెలిసి రంగయ్య హైదరాబాదు వెళ్ళాడు. రఘుకి వెంటనే పెళ్ళిచేయకపోతే - ఆ రాణి బుట్టలో వేసుకుంటుందని తలచాడు- నగరంలో వెంకయ్యను కలిసి తన మనోనిశ్చయం వెల్లడించాడు రంగయ్య. వెంకయ్య ఎగిరి గంతేశాడు, లక్షాధికారి తనంతట తాను కోరి పిల్లనడిగితే-కాదనగలడా? సంతోషంతో ఉప్పొంగిపోయాడు.

వెంకయ్యకూతురు రాధకూడా రఘు చదువుకుంటున్న కాలేజీలోనే చదువుకుంటున్నది. వెంకయ్యతో వియ్యం ఖాయపరచుకొని ఇంటికి వచ్చేశాడు రంగయ్య.

ఈలోగా లాయరు రామనాధం తన మేనగోడలికి ఆరోగ్యం సరిగా ఉండటంలేదనీ - కొన్నాళ్ళపాటు ఏదైనా పల్లెటూర్లో ఉంచితే కోలుకుంటుందని డాక్టర్లు చెప్పారని - అంచేత యీవూళ్లో ఉంచుదామని తీసుకొచ్చానని చెప్పాడు. అతను రంగయ్య లాయరు. సరే తన పాతయిల్లు ఖాళీగా ఉన్నదని అందులో ఉండమని చెప్పాడు రంగయ్య.

పాత యింట్లో వుంటున్న లాయరుగారి మేనకోడల్ని రంగయ్య చూశాడు. ఆ పిల్ల అందచందాలు, గుణగణాలు వినయ విధేయతలు అతన్ని ఆకర్షించాయి. ఈ అమ్మాయినే కోడలుగా చేసుకోవాలనుకున్నాడు. లాయర్ని కబురంపి ఈ శుభవార్త తెలియపరిచాడు.

ఆ సమయానికి - వెంకయ్య యిక్కడికి వచ్చాడు. రంగయ్య సంబంధం కుదుర్చుకు వెళుతూ ముహూర్తం త్వరలో పెట్టుకుందామన్నాడు గానీ, యింతవరకూ వార్తయినా లేదేమిటా అని అనుమానం కొడసూపి వచ్చాడు. యిక్కడి తతంగమంతా చూశాడు. లాయరుగారి మేనకోడలని చెప్పుకుంటున్న ఆ "పిల్ల"ను చూడగానే ఏదో మోసం జరుగుతున్నదని గ్రహించాడు. ఈ సంగతి రంగయ్య బావమరిది రమణయ్య చెవిని వేశాడు వెంకయ్య.

ఆ మోసమేదో ఎవరూ చెప్పనక్కరలేకుండానే స్వయంగా చూశాడు రంగయ్య. తన కొడుక్కి చేసుకోవాలనుకుంటున్న ఆ పిల్ల - వెంకట్రావు కూతురు రాణి! వేష భాషలు మార్చుకోగానే తను మోసపోయాడు. సకాలంలో గ్రహించాడు గానీ, లేకపోతే తనకుటుంబానికి తనకు తన కొడుక్కి, ఎంతో అన్యాయం జరిగిపోయి వుండేది. వెంకట్రావును పట్టుకొని నానా మాటలు అన్నాడు. వెంకట్రావు అవమానంతో కూతుర్ని తీసుకొని పట్నం వెళ్ళిపోయాడు.

ఈ ఘటన అంతా ముగిసాక - వెంకయ్యకు కబురంపి - వాళ్ళమ్మాయి రాధని కోడలుగా చేసుకుంటానని మళ్ళీ చెప్పాడు రంగయ్య, ముహూర్తం నిశ్చయించాడు. తిరుపతిలో పెళ్ళి, అంతా కలిసి పెళ్ళికి తిరుపతి బయల్దేరారు.

.... రఘు, రాధల వివాహం జరుగుతుందా?

.... రాణి ఏమయింది?

.... రంగయ్య కోర్కెలు సఫలమయ్యాయా?

.... రఘు-రాణితో సంబంధానికి ఒప్పుకున్నాడా??

.... ఇవన్నీ తెలుసుకోవాలంటే వెండి తెరమీద చూడాల్సిందే!

* పాటలు *

పాట నెం. 1

రచన : పాడినవారు :
వరప్రసాదరావు ఘంటసాల, ఎస్. జానకి

రఘు : చెప్పకయే తప్పించుకు పోవకు

రాణి : తెలిసినవే తెలియనట్లు అడుగకు ॥చెప్పకయే॥

రఘు : పడతులు కొందరు పలుకరించకే
కన్నులతోనె కవ్వించెదరు
చూపులకర్థం వలపేనా
వేడుకచేసే తలపేనా

రాణి : పలుకరించినా, తెలికొపనీ
కన్నులతోనే నవ్వించెదరూ
నవ్వుల కర్థం తెలపాలా
వలపును వలచీ చూపాలా ॥చెప్పకయే॥



రఘు : మొగ్గవంటి నును బుగ్గన రేగిన
సిగ్గుదొంతరలు మొగ్గుట చూసీ
కన్నెగులాబీ ఏమనెనే
కోటీవసంతుకు ర[illegible]నా

రాణి : గోటి మీటులకె గీటులు పడునట
గాలి అలలలో తేలునట
తాకుట తగదని తెలిపిందీ
ఆకున వొదిగి నిలిచిందీ ॥చెప్పకయే॥

రఘు : కౌగిలెరుగనీ కోడెవయసులో
అదిరే పెదవుల మధువును చూసీ

నామది నీతో ఏమనెనే
నీదరివుంటె చాలనెనా

రాణి : నీలోదాగిన వలపు తెలిపెనూ
నీలోవున్నది నేననెను
నీవూ నేనూ ఒకటనెనూ
ప్రేమే మనసు కనుగొనెనూ



రఘు, రాణి : ఆహా....హాహా....
లాలా....లాలలా....

పాట నెం. 2

రచన : కొసరాజు   పాడినవారు : పి. సుశీల

రాణి : ఇంటికే కళదెచ్చు ఇల్లాలూ
సాటిరావూ కోటి దీపాలు   ॥ఇంటికే॥

పొద్దుపొద్దునలేచి ఇల్లలికి ముగ్గేసి
గడప పచ్చన చేసుకోవాలీ
బద్ధకమ్మూ వదులుకోవాలీ
వంటింటిపనులన్ని పద్దికగ దిద్దుకొని
వంశానికే వన్నెతేవాలీ

॥ఇంటికే॥

అత్తమామలమీద అతిభక్తి జూపించి
పూలలో పెట్టి పూజించాలీ
పెద్దతనమును గౌరవించాలీ
పతిమాట ఏ పొద్దు రతనాలమూటయనీ
అడుగుదాటక నడచుకోవాలి


॥ఇంటికే॥

ఇరుగింటి అమ్మలతో పొరుగింటి కొమ్మలతో
పొరపొచ్చములు లేక మెలగాలి
పుట్టినింటికే పరువుతేవాలీ
పేదసాదలనెంతో ఆదరమ్మునజూచి
పుణ్యవతియని పేరు పొందాలి   ॥ఇంటికే॥

పాట నెం. 3

రచన : వరప్రసాదరావు   పాడినవారు : పి. సుశీల

రాధ : నీలిమేఘాలలో నిలిచి చూసెదవేల



ఎవరికోసము చందమామా
నీవెవరివాడవు చందమామా
॥నీలిమేఘాల॥

నీ రోహిణీదేవి నినుజూసి
నవ్వింది
అనురాగ వెల్లువలు నీపైన చల్లింది
అందుకొన కుండగనె అలిగిపోయెదవా
తారతో తగువని తరలిపోయెదవా ॥నీలిమేఘాల॥

నేలపై నీ కలువ నీరాక చూసింది
మధుర విందులుచేయ నీకొరకె పూచింది
కలువ కోరికలన్ని కలత కలలేనా
తరుణి జీవితమంత తెగిన అలలేనా
॥నీలిమేఘాల॥

పాట నెం. 4

రచన : వరప్రసాదరావు   పాడినవారు ; ఘంటసాల

రఘు : ఎందుకూ తాగేది ఎందుకూ ॥ఎందుకూ॥



నిషాలోనె కుషీవుంది
కుషీలోనె నిషావుంది
కుషీనిషా లేకపోతే
బతుకంతా వృధా
జీవితమే వృధా
వృథా.... వృధా.... వృధా
అందుకూ తాగేది అందుకూ ॥అందుకూ॥

మెదడులోని కలతలన్ని
కుషీలోన కరిగిపోవు
మనసులోని మలినమంత
నిషానుంచి వొలికిపోవు-అయినా
కుషీనిషా లేకపోతే
బతుకంతా వృథా, జీవితమే వృధా
వృథా, వృథా, ॥అందుకూ॥

ఇల్లు ఒళ్లు గుల్లైనా
వదలలేరు యీమత్తు
బడాబడా వాళ్ళంతా
దానివలవుడే గమ్మత్తు ॥ఎందుకూ॥

ఖుషీనిషా లేకపోతే
బతుకంతా వృధా – జీవితమేవృధా
వృధా....వృధా.... ॥అందుకూ॥



పాట నెం. 5

రచన ; వరప్రసాదరావు

పాడినవారు ; పి. సుశీల

రాధ ; అలుక కతమును తెలుపవూ
పలుకరించినా పలుకవూ
ఏలనాపై కోపమూ
ఏమి జరిగెను లోపమూ ॥అలుక॥

కలువరేకుల కనులజూసీ
కలవిపేతువు హృదయమూ
వాలుచూపుల వలలువేసీ దోచుకుందువు
యవ్వనము ॥అలుక॥

పక్కపక్కల ఎవరైనా
నక్కినారని తెలిసెనా
మరపురానీ మగువరాణీ మనసులోనే
నిలిచెనా ॥అలుక॥

వెన్నెలందున మత్తుకలిపీ చందమామే చల్లెనా
వలచి పిలిచిన వనితకొరకూ
వయసు పరుగున వెళ్లెనా ॥అలుక॥

పాట నెం. 6

రచన : దాశరథి   పాడినవారు : ఎల్. ఆర్. ఈశ్వరి

నర్తకి: చూపిస్తాలే తమాషా
నీకే నీకే నీకే
చూడని అందాలు వలపుబంధాలు
అన్నీ నీకే నీకే   ॥చూపిస్తాలే॥

కనులు కలిపే వేళయిదే
మనసు తెలిపే వేళాయిదే   ॥కనులు॥

మనమొకటైతే మజా మజా
నిగనిగలన్నీ నీ కోసమే
ఇలా....రా....   ॥చూపిస్తాలే॥

మధువు పెదవికి అందెనులే
మగువ నీ ముందు ఆడిందిలే
॥మధువు॥



జీవితమంతా నిషానిషా
విరిసిన పరువము నీ కోసమే
ఇలా....రా....
॥చూపిస్తాలే॥

ఓ.... హోహో.... ఓ హో హో
నీది వయ్యారి.... నీదె సింగారి
నీదె చిన్నదీ
వేచివేచి వుందోయి.... లేలే
ఉహూ.... కలుసుకో.... హాయినీది
ఉహూ.... రారా.... హాయినాది
ఉహూ.... నేడె.... రేయినీది
ఉహూ.... రారా.... హాయినాది

సాంకేతిక నిపుణులు

సంగీతం : పెండ్యాల నాగేశ్వరరావు
పాటలు : కొసరాజు, దాశరథి, వరప్రసాదరావు
ఫొటోగ్రఫీ : వి. యస్. ఆర్. స్వామి W. I. C. A.
ఆపరేటివ్ కెమెరామన్ : పి. దేవరాజ్
కూర్పు : కోటగిరి గోపాలరావు
కళ : తోట వెంకటేశ్వరరావు
మేకప్ : పీతాంబరం, మాధవరావు, మాధవయ్య
రమేష్, నరసింహులు
దుస్తులు : కె. సూర్యారావు
స్టిల్స్ : మోహన్ బ్రదర్స్
పబ్లిసిటీ డిజైన్స్ : గంగాధర్
ప్రెస్ పబ్లిసిటీ : జ్యోతి పబ్లిసిటీస్
ప్రొడక్షన్ : శ్రీనివాసరావు, డి. అప్పారావు
అసోసియేట్ ప్రొడ్యూసర్ : యర్రా కేశవరావు
స్టూడియో : వీనస్

శబ్దగ్రహణం

మాటలు : ఏ మోహన్ (వీనస్ స్టూడియో)
పాటలు : ఏ. ఆర్. స్వామినాధన్ (విజయాగార్డెన్స్)
కోటేశ్వరరావు (భరణీ)
జె. జె. మాణిక్యం (ఏ. వి. యం)

లేబరేటరీ :
విజయా లేబరేటరీ By ఎస్. ఆర్. రంగనాధన్

అవుట్‌డోర్ యూనిట్ :
ప్రసాద్ ప్రొడక్షన్స్ అండ్ సినీ మొబైల్స్

సహాయకులు

అసోసియేట్ డైరెక్టర్స్ : యన్. గోపాలకృష్ణ, B. Sc.
జి సత్యం, B. A.
సహాయదర్శకుడు : వి. సూర్యకుమార్, B. Sc.
సంగీతం : ప్రసాదరావు
నృత్యాలు : తారాబాను, రాజు
ఎడిటింగ్ : మహేశ్వరరావు, బి. వేణు
కళ : భాస్కరరాజు
మేకప్ : టి నాగేశ్వరరావు
దుస్తులు : సూకరాజు, రమణ
ప్రొడక్షన్ : కె యస్. అప్పారావు

ప్రవీణా పిక్చర్స్

పెళ్ళి సంబంధం

రచన, దర్శకత్వం. కె. ఎస్. ప్రకాశరావు ... నిర్మాత: బి. విశ్వనాథం

